# అవగాహనే అనుశాసనమవనీ



శ్రీ జిడ్డు కృష్ణమూర్తి

తెలుగు సేత :

నీలంరాజు లక్ష్మీప్రసాద్

## అవగాహన సమయాల మధ్య నుండే విరామకాలంలో చేయదగిన దేమిటి?

**ప్రశ్న:** అవగాహన అనేది శాశ్వతమైనది కాకపోతే, కేవలం అది ఒక మెరుపులా మెరిసి మాయమయ్యేదైనట్లయితే, ఈ మెరుపుల మధ్య ఉండే కాలంలో ఏమి జరుగుతుంది?

**జి.కృ :** అవగాహన మెరుపులా మెరిసినపుడు, అది మీ నేపథ్యంలో నుండి పుట్టుకొచ్చిందికాదు, అని గ్రహించండి. ఆ క్షణాన మీ నేపథ్యం సంపూర్ణ నిశ్శబ్దంలో వుంటుంది. ఈ నేపథ్యం గనక నిశ్శబ్దంగా వుండక పోతే, అవగాహన అనేది వుండదు. ఎందువల్లనంటే, నేపథ్యం గనక ఎప్పుడూ ఉన్నట్లే వుండిపోతే, ఆ సంభవించిన దానికి తన పాతరంగే పులుముతుంది. నిజానికి ఈ సంభవించిన మెరుపు అవగాహన, కొనసాగేది కాదు. శాశ్వతమైనది. నీ నేపథ్యం అనగా నీ అనుభవం పోగేశిన జ్ఞానం, ఇదే ఈ సాధారణ నేపథ్యమే, జీవితంలోని ప్రతి సవాల్‌కు స్పందిస్తుంటుంది.

అర్థమవడమనేది ఒక్క క్షణంలో మెరుపు లాగానే మెరిసిపోతుంది. ఈ మెరుపు సోమరితనంలో వున్నమనసు, వికృతీకరింపబడిన మనసు, సంప్రదాయంలో చిక్కుకున్న మనసు, మందకొడి మనసు, బుద్ధి హీనమైన మనసు, ఇలాంటి మనస్సుల్లో సంభవించదు. అలాగే అధికారవాంఛతో నిండిన, పదవి, అంతస్తు కాంక్షించే మనసుకు ఈ అవగాహన సంభవించదు. ఈ అవగాహన అనే మెరుపు, అమిత చురుకుగా వుండే మనసు వద్దకే వస్తుంది అలాంటి మనసు, ఆమెరుపు సంభవించినప్పుడు

## అవగాహనపై ఆసక్తి

అవగాహన వర్తమానంలో, ఈ సమయాన జరగవలసినదే కానీ, భావి కాలంలో జరిగే ప్రశ్న లేదు; 'అర్థం చేసుకుంటాను' అని భావిని సూచించే మాట వ్యర్ధమైనది. ఇప్పటికిప్పుడు అర్థమవాలి; లేకుంటే నాకసలు అర్థమే కాదు. దీనిని పరీక్షించి చూస్తే, అవగాహనకు ఆసక్తి వుండాలి అనేది తెలుస్తుంది. ఈ ఆసక్తి అనేది వర్తమానంలో ఇప్పుడు ఇక్కడ వుండాల్సిందేకానీ, రేపు ఎల్లుళ్ళలో వుండడమనే ప్రశ్న ఉదయించదు, నీకు ఆసక్తి లేదు కాబట్టి, మేధ ఏదో సాకును కనిపెడుతుంది, లేదా వాయిదా వేయడానికి ఒకవైఖరిని సృష్టిస్తుంది.

**(జిడ్డు కృష్ణమూర్తి 1932)**

## అవగాహన : సమతూకమైన జీవితం

హృదయంలో అవగాహన ఉంటే, జీవితంలో లయబద్ధంగా పనులు చేసుకోవచ్చు. అస్తవ్యస్తంగా కనిపించే ఈ జీవితానికి అవగాహనే ముఖ్యమైన లక్ష్యం. దైనందిన వ్యవహారాల్లో సతతమూ విచార శీలనతో, జీవితానికి బందీలము కాకుండా బ్రతకవచ్చు. అలాంటి జీవితమే, బ్రతుకును లయబద్ధంగా నడుపుతుంది. అవగాహన ద్వారా ఈ సమతూకం సాధించలేకపోతే, వినోద కాలక్షేపం, ఆకర్షణ, సందడి, జనులు ఏ అభిప్రాయం వెలిబుచ్చుతున్నారు, మరొకరు ఏమి వ్యాఖ్యానిస్తున్నారు, అనేవి ముఖ్యంగా కనిపిస్తాయి.

**(జిడ్డు కృష్ణమూర్తి 1935 ప్రాంతంలో)**

## అంతర్‌గాహ్యత మౌలికమైన విప్లవాన్ని సాధిస్తుంది

మీ వ్యక్త స్థితిలో (conscious state) లో, ఇది మీకు ప్రత్యక్షానుభవం ద్వారా అర్థం కాకపోయినా, ఈ వక్త చెప్తున్నది వినండి. నిజానికి, లోతైన మౌలికమైన మానవ ప్రతిస్పందనలు (Responses) నామరహితమైనవి. నేనేదో చెప్తున్నానీ, అటుతర్వాత మీరు అర్థం చేసుకుంటారనీ కాదు; కానీ మనస్సు గనక ఆలకించెడి స్థితిలో వుండినట్లయితే, 'మీది', 'నాది' అనే దానితో నిమిత్తం లేకుండా, ఓ అవగాహన, ఓ అంతర్ గ్రాహ్యత, మౌలికమైన ఒక విప్లవాన్ని సాధిస్తుంది.

**(జిడ్డు కృష్ణమూర్తి ఇండియా 1959)**

ఈ అంతర్‌యాత్ర ఏకాంతంలోనే చేయాల్సి వున్నది. బాహ్య ప్రపంచంలోని సంఘటనలకు, ప్రతిచర్య (Reaction) గా కాదు. ఈ జీవితాన్ని అర్థం చేసుకోడం అనివార్యమని తెలుసుకున్నారు కాబట్టి.

**(జిడ్డు కృష్ణమూర్తి ఇండియా 1959)**

## సత్యానికి నువ్వే దారి; వేరేదారి లేదు

ఆ సత్యం ఏ ఆలయంలోనూ, ఏ మసీదులోనూ ఏ చర్చ్‌లోనూ లేదు. దానికి దారి అంటూ ఏమీలేదు; మనిషి, తనని తాను అర్థం చేసుకోడం ఒక్కటే మార్గం. తననితాను పరిశీలించుకోవాలి. నేర్చుకోవాలి. అప్పుడే ఆ అనంతమైనది (eternal) దర్శనమిస్తుంది.

**(జిడ్డు కృష్ణమూర్తి)**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Avagahana+Anusasanamavani**

* * *